www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | గురు వారం, 29 సెప్టెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు | సంపుటి - 07, సంచిక-161 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ శుభవార్త

నాలుగు శాతం డిఎ పెంచుతూ కేబినేట్ నిర్ణయం

ఉచిత బియ్యం పథకం మరో మూడు నెలలు పొడిగింపు

కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కార్ శుభవార్త చెప్పింది.పండుగలకు ముందు నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ కానుకను ప్రకటించింది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో డియర్‌నెస్ అలవెన్స్‌ను, డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో ఫ్రీ రేషన్ పథకం కాలపరిమితిని కూడా పొడిగించింది. ఉద్యోగులకు చెల్లించే కరవు భత్యం డీఏను నాలుగు శాతం మేర పెంచుతూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. అలాగే ఉచిత బియ్యం పథకాన్ని మరో మూడు నెలలు పెంచాలని 2వ

## అయోధ్యలో లాతా మంగేష్కర్ కూడలి



ప్రారంభించిన సిఎం యోగి ఆదిత్యనాథ్

**అయోధ్య,సెప్టెంబర్, 28 (సమ సమాజం):** లెజెండరీ సింగర్ లతా మంగేష్కర్ కు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా నివాళి అర్పించింది. ఆమె 93వ జయంతి సందర్భంగా యోగి ప్రభుత్వం లతా మంగేష్కర్ స్మారకార్థం 'లతా మంగేష్కర్ చౌక్ 'ను ఏర్పాటు చేసింది. రూ.7.9 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ కూడలిని బుధవారం కేంద్ర టూరిజం మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించారు. సరయూ నది ఒడ్డున ఉన్న ఈ 2వ

## టూరిజం అవార్డుల్లో తెలుగు రాష్ట్రాలు సత్తా

అవార్డుల రాకతో మరింత అభివృద్దికి చర్యలు

పర్యాటక అభివృద్ధి చర్యలకు మరింత ఊతం



**హైదరాబాద్,సెప్టెంబర్, 28 (సమ సమాజం):** టూరిజం అవార్డుల్లో తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి. జాతీయస్థాయిలో ఏపీ, తెలంగాణ ముందు వరుసలో నిలిచాయి. ఉత్తమ పర్యాటక రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. ఉత్తమ క్రీడా పర్యాటకం కింద గోల్ఫ్ విభాగంలో తెలంగాణ మొదటి స్థానం దక్కించుకుంది. ఇక, ఆంధ్రప్రదేశ్ హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డును కైవసం చేసుకుంది. టూరిజం డెవలప్ మెంట్‌లో ఈ అవార్డును అందుకుంది. అనేక 2వ





2న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా గాంధీ విగ్రహావిష్కరణ

విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

సింగరేణి ఉద్యోగులకు సిఎం దసరా కానుక

లాభాల్లో 30శాతం వాటా చెల్లింపునకు కెసిఆర్ నిర్ణయం

# జాతీయ పార్టీపై కెసిఆర్ ముమ్మర కసరత్తు

దసరా నాటికి కొలిక్కి వచ్చే అవకాశాలు ■ అదేరోజు పార్టీ ప్రకటనకు ఛాన్ అంటూ వార్తలు

**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** పార్టీకి సంబధించి సిఎం కెసిఆర్ ముమ్మర్ కసరత్తు చేస్తున్నారని సమాచారం. ఇప్పటికే పలు రాష్ట్రాల సిఎంలతో కలసి ముచ్చటించారు. అలాగే పలువురు నేతలతో భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఇటీవలే సిఎం కెసిఆర్ నితీశ్ కుమార్ సహా రైతులతో వరుస భేటీ నిర్వహించారు. దీంతో పార్టీ ఏర్పాటులో వెనక్కి తగ్గేదిలేదన్న రీతిలో ఉన్నారు. దసరా రోజున తెలంగాణ సీఎం కేసీఆర్ కొత్త జాతీయ పార్టీ ప్రకటన ఉండనుందనే ఊహాగానాలు ఎప్పటి నుంచో వినవస్తున్నాయి. దీని కోసం ఫామ్ హౌస్ వేదికగా కేసీఆర్ కసరత్తు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. దసరా రోజునే టీఆర్ఎస్ ఎల్పీ సమావేశం 3వ

## దళితబంధు స్పూర్తితో త్వరలో గిరిజన బంధు

సింగరేణి ఉద్యోగులకు బోనస్‌పై కవిత హర్షం




**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** దళితబంధు స్పూర్తితో త్వరలో గిరిజనబంధు ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్ నాచారంలో 2వ

## హైకోర్టులో తెలంగాణకు ఊరట

విద్యుత్ బకాయిల చెల్లింపుపై స్టే

**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** తెలుగు రాష్ట్రాలమధ్య కొనసాగుతున్న విద్యుత్ బకాయిల చెల్లింపు వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఏపీకి బాకీపడ్డ ట్రాన్స్ కో బిల్లుల 2వ





## టాలీవుడ్‌లో మరో విషాదం

సూపర్‌స్టార్ కృష్ణ సతీమణి ఇందిరాదేవి కన్నుమూత

ఇందిర మృతితో మహేశ్‌బాబు ఇంట్లో విషాదం

ఏడాదిలోనే కృష్ణకు వరుసగా రెండో విషాదం

రమేశ్ బాబు మృతితో తీవ్రంగా కుంగిపోయిన ఇందిరాదేవి

నివాలి అర్పించిన పలువురు సినీ రాజకీయ ప్రముఖులు

2వ

## రాహుల్ యాత్ర..విపక్షాల జోడో యాత్ర కావాలి

బిజెపికి ప్రత్యామ్నాయంగా ప్రజల చెంతకు చేరాలి

విపక్షాలను కలుపుకుని పోయే యత్నాలు ముమ్మరం కావాలి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** దేశంలో ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు అన్నది కాంగ్రెస్ లేకుండా సాగడం సాధ్యం కాదని అన్ని పార్టీలు గుర్తించాయి. అయితే కాంగ్రెస్ కనీసం వందసీట్లు గెలుచుకోగలిగితే దేశంలో బిజెపి ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పడడం 2వ

## మాజీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావుకు ఊరట

లక్షపూచీకత్తుతో పాటు షరతులతో బెయిల్ మంజూరు



**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** మారేడ్‌పల్లి మాజీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావుకు బెయిల్ మంజూరు అయింది. రూ.లక్ష పూచికత్తుతో నాగేశ్వరరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కిడ్నాప్, అత్యాచారం కేసులో నాగేశ్వరరావు జైలుకెళ్లిన విషయం 3వ

## మునుగోడు ప్రజలు తలదించుకునేలా నేను చేయలే : రాజగోపాల్‌రెడ్డి

అప్పులు తెచ్చి మరీ వారిని ఆదుకున్నా

మునుగోడు సభలో మాజీ ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** తెలుగు రాష్ట్రాల్లో ఏ ఇద్దరు కలిసినా మునుగోడు గురించే చర్చించు కుంటున్నారని బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా 3వ

## ప్రశాంతంగా పండుగలను జరుపుకోవాలి

శాంతియుత వాతావరణంలో పండుగల నిర్వహణ చేసుకోవాలి ● బతుకమ్మ, దసరా, నవరాత్రోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత

దసరా పండుగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం● సైబరాబాద్ సిపి ముందస్తు హెచ్చరికలు జారీ



**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** బతుకమ్మ, దసరా, నవరాత్రోత్సవాలు, మిలాద్-ఉన్-నబీ దృష్ట్యా.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌స్టీఫెన్ రవీంద్ర అన్నారు. బందోబస్తు ఏర్పాట్లపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర జాయింట్ సీపీ అవినాష్ మహంతి, ట్రాఫిక్ డీసీపీ టి శ్రీనివాసరావు, బాలానగర్, మాదాపూర్, శంషాబాద్ జోన్ల లా అండ్ ఆర్డర్ డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో, ట్రాఫిక్ , సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, ఎస్ఓటీ తదితర 2వ



## ఉప ఎన్నిక వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారా..!

సిఎం కెసిఆర్ తీరుపై ఈటెల మండిపాటు

**నల్లగొండ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** సీఎం కేసీఆర్‌పై భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మరోసారి ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రికి ఉపఎన్నికలు వచ్చినప్పుడు 2వ

## హెచ్‌సిఏపై మరో కేసు నమోదు

టిక్కెట్లపై సమయం తప్పుగా ముద్రించడంపై ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై మరో కేసు నమోదయ్యింది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ టికెట్లపై సమయం తప్పుగా ముద్రించారని న్యాయవాది ఫిర్యాదు చేయగా బేగంపేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి సమయాన్ని తప్పుగా టికెట్లపై ముద్రించారని న్యాయవాది ఫిర్యాదు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.మ్యాచ్ సమయాన్ని తప్పుగా ముద్రించడం వల్ల క్రికెట్ అభిమానులు గందరగోళానికి గురైయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బేగంపేట పోలీసులు హేసీఏపై కేసు నమోదు చేశారు. టికెట్ విక్రయాలకు సంబంధించి అవకతవకల విషయంలో ఇప్పటికే హేచ్‌సీఏపై మూడు కేసులు నమోదు కాగా, తాజా కేసుతో వాటి సంఖ్య నాలుగుకి చేరుకుంది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** భారతదేశంలో బంగారం ధర గత మూడు రోజులుగా స్థిరంగా ఉండగా.. నేడు మాత్రం అత్యంత స్వల్పంగా తగ్గింది. సెప్టెంబర్ 27, 2022న 24 క్యారెట్లపై రూ.230, 22 క్యారెట్లకు రూ.200 వరకూ తగ్గింది. నిజానికి దీనిని తగ్గడంలా భావించకున్నా కూడా 2వ



## రాజన్న పాలన పేరుతో ప్రజలకు పంగనామాలు

సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ 2లో

## మంత్రి ఇంద్రకరణ్ దిష్టిబొమ్మ దగ్ధం

దళితులకు క్షమాపణలు చెప్పాలన్న బిజెపి

**నిర్మల్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** జిల్లాలో బీజేపీ నిరసనలు కొనసాగుతున్నాయి. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలపై కమలం నేతలు మండిపడుతున్నారు. ఇంద్రకరణ్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. 2 రోజుల క్రితం నర్సాపూర్ మండల కేంద్రంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దళిత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తమ ఇష్టం ఉన్నవారికి దళిత బంధు ఇస్తామని... అడగడానికి మీరెవరంటూ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో 2వ

# సంపాదకీయం

## కాంగ్రెస్‌ను వంచించిన అశోక్ గెహ్లాట్ !

జాతీయ కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోడీపడుతున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ రాజకీయం చేస్తారని...కాంగ్రెస్‌లో సంక్షోభం సృష్టిస్తారని ఎవరూ నమ్మలేకపోయారు. కానీ ఆయన చేస్తున్న కుటిల రాజకీయాల కారణంగా అసలు కాంగ్రెస్ ఎవరిని నమ్మాలో..ఎవరిని నమ్మకూడదో తేలిపోయింది. నమ్మిన బంటుగా ఉంటూనే రాజస్థాన్‌లో సంక్షోభం సృష్టించడం ద్వారా అధికార పీఠం తన నుంచి దూరం కాకుండా చూడాలని ఎత్తులు వేసిన తీరు కాంగ్రెస్ కళ్లు తెరిపించింది. నిజానికి గాంధీయేతర వ్యక్తిని పార్టీ అధ్యక్ష స్థానం కోసం ఎంపిక చేసిన వారిలో అశోక్ గెహ్లాట్ ముందు వరుసలో నిలిచారు. కానీ అంతలోనే ఆయన జోడు పదవులపై ముచ్చటపడ్డారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సచిన్ పైలట్‌ను సీఎంగా ఆమోదించబోమని స్పష్టం చేయడం ద్వారా తన కుత్సిత రాజకీయ వైఖరిని చాటుకున్నారు. ఇలాంటి వ్యక్తి పార్టీ అధ్యక్షుడు అయితే పార్టీ బతికి బట్టకడుతుందని అనుకోవడం మూర్ఖమే అవుతుంది. వెంటేనే కాంగ్రెస్ పార్టీ మేల్కొని తక్షణం రెండు చర్యలు తీసుకోవాలి. ఒకటి రాజస్థాన్‌లో సచిన్ పైలట్‌కు సిఎం పదవి కట్టబెట్టడం ద్వారా యువతకు భరోసా ఇవ్వాలి. అలాగే కుత్సిత రాజకీయం నెరిపి అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేసిన గెహ్లాట్‌ను గెంటే యడం కూడా అవసరమే. లేదా కాంగ్రెస్ పార్టీలో ఓ మూలన పడి ఉండేలా చేయాలి. అశోక్ గెహ్లాట్ కంటే అర్హుడైన వ్యక్తి దొరకరని పార్టీ అధినాయకత్వం ముచ్చటపడిపోతున్న దశలో, ఆయన రాత్రికి రాత్రి ఓ తిరుగుబాటుదారుడిగా తయారు కావడం కాంగ్రెస్ అధిష్టానానికే కాకుండా పార్టీని నమ్ముకుని ఉన్నవారికి మింగుడు పడని వ్యవహారం. గెహ్లాట్ వర్గానికి చెందిన తొంభైమంది ఎమ్మెల్యేలు రాజకీయ సంక్షోభం సృష్టించడం అంతా కూడా గెహ్లాట్ కనుసన్నల్లోనే జరిగిందనడానికి అనుమానాలు అక్కర్లేదు. పార్టీ ఎమ్మెల్యేలు ఏకంగా అధిష్మానం దూతలతో భేటీకి కూడా నిరాకరించడం, గెహ్లాట్ స్థానంలో ఆయన మనిషే ఉండాలని డిమాండ్ చేయడం వంటివి ధిక్కార స్వరానికి పరాకాష్టగా చూడాలి. ముఖ్యమంత్రిగానూ, పార్టీ జాతీయాధ్యక్షుడిగానూ తానే చక్రం తిప్పుతానంటూ గెహ్లాట్ చేసిన ప్రతిపాదనకు రాహుల్ మోకాలడ్డడంతో ఈ సంక్షోభం పుట్టుకొచ్చిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో పార్టీలో యువనేతగా ఉంటున్న సచిన్ పైలట్ కూడా ఆగ్రహంగా ఉన్నారు. ఈ పరిణామాలను బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది. ఎన్నికలకు ముందు రాజస్థాన్‌లో పగ్గాలు చేపట్టాలని బిజెపి ఉవ్విళూరుతోంది. ఎలాగైనా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సచిన్ పైలట్‌ను లాగేసుకునే యత్నాలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో ఓమారు ఇలాంటి ప్రయోగాలు చేసిన బిజెపి దెబ్బతింది. అందుకే పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తోంది. ఇష్టం వచ్చినట్టు చేసుకోండని రాహుల్, ప్రియాంకలకు సచిన్ పైలట్ ఎంతో ఆవేదనగా స్పష్టంచేశారట. ఈ క్రమంలో సచిన్ పైలట్ లేని రాజస్థాన్ ప్రభుత్వానికి అంగీకరించి, ఆ యువనాయకుడిని చేజేతులా బయటకు పంపించి వేయాలా అన్నది కాంగ్రెస్ అధిష్మానం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఎందు కంటే ఇప్పుడు బిజెపి గోతికాడ నక్కలా కాచుకుని ఉంది. అవకాశం ఏ మాత్రం అనుకూలంగా ఉన్నా అది వదలబోదు. గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ సమస్యల ఊబినుంచి క్రమంగా బయటపడుతున్నట్టుగా కనిపించింది. రాహుల్ గాంధీ మొదలు పెట్టిన భారత్ జోడో యాత్ర పార్టీకి చక్కని ఊపునిస్తోంది. ప్రజల్లో మంచి స్పందన వస్తోంది. మరోపక్క పార్టీ జాతీయాధ్యక్ష పదవి విషయంలోనూ అడుగు ముందుకు పడింది. కాంగ్రెస్‌ను గాంధీల పార్టీగా, వారసత్వ రాజకీయాలకు ప్రతీకగా భారతీయ జనతా పార్టీ విమర్శలు చేస్తున్న నేపథ్యంలో గాంధీయేతర వ్యక్తికి పార్టీ పగ్గాలు అప్పగించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో శశి థరూర్ వంటివారు కూడా బరిలోకి దిగుతున్నారు. అశోక్ గెహ్లాట్ లాంటి వారు అధ్యక్షుడు కాబోతున్నారన్న సంకేతాలు ఇచ్చారు. అక్టోబర్ 21న జరిగే ఎన్నికల్లో ఆ పార్టీ అధ్యక్షుడు అవుతారని భావించారు. దీంతో ప్రత్యర్థుల నోళ్ళు మూతబడతాయని సోనియా లాంటి వారు కూడా ఆలోచించి ఉంటారు. ఈ క్రమంలో రాజస్థాన్ తిరుగుబాటు వ్యవహారం సోనియా, రాహుల్‌కు మింగుడు పడని వ్యవహారంగా మారింది. గెహ్లాట్ పార్టీ పీఠాన్ని అధిష్టించక ముందే పార్టీమీద గాంధీలకు పట్టులేదన్న ప్రమాద ఘంటికలు మోగాయి. భారత్ జోడో కాదు, ముందు కాంగ్రెస్ జోడో యాత్ర ఆరంభించు అని ప్రత్యర్థులు రాహుల్ మీద చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు మరింత బలం చేకూరింది. అధ్యక్షస్థానాన్ని స్వీకరించి, రెండేళ్ళ దూరంలో ఉన్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని ఒడ్డుకు చేరుస్తారని సోనియాగాంధీ ఎంతో నమ్మిన గెహ్లాట్ ముఖ్యమంత్రి పదవిపై ఉన్న వ్యామోహంతో పార్టీ పరువు రోడ్డున పడేస్తారని ఊహించలేక పోయారు. కాంగ్రెస్‌ను అంటిపెట్టుకుని పదవు లను, అధికారన్ని అనుభవించిన ఈ వృద్ధతరంనేత ఈ వయసులో ఇలా కుట్రలకు తెరలేపుతారని ఊహించి ఉండరు. కపిల్ సిబల్, ఆజాద్ లాంటి నేతలు అంతా పార్టీని వీడడంతో ఇక నమ్మకస్తులే ఉంటారని అను కుంటున్న తరుణంలో ఇంతగా తెగిస్తారని పార్టీ శ్రేణులు కూడా ఊహించ ఉండరు. పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి సత్తా కలిగిన నేతగా భారతీయ జనతాపార్టీతో పోరాడుతారని అంతా భావించారు. అయితే తనకు సచిన్ పైలట్‌తో కత్తులు దూయడమే ముఖ్యమని గెహ్లాట్ భావించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అనూహ్య విజయంలో పైలట్ పాత్ర ఎంతో ఉంది. తన నలభైయేళ్ళ రాజకీయ జీవితంలోనూ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగానూ సంపాదించిన తెలివితేటలన్నీ ఆయనకు సీఎం పదవి దక్కకుండా చేయడానికే గెహ్లాట్ ఉపయోగిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా జాతీయస్థాయిలో పార్టీని కాపాడటం కంటే, రాష్ట్రంలో అధికారం తన చేతుల్లో ఉండటమే ప్రధానమని ఈ తిరుగుబాటు ద్వారా తేల్చిచెప్పారు. ఇలాంటి నేతను నమ్ముకుంటే కాంగ్రెస్ నిండా మునగడం ఖాయం. ఇప్పటికైనా కాంగ్రెస్ మేల్కొని గెహ్లాట్‌ను దూరం పెట్టడం ద్వారా రాజస్థాన్‌ను, కాంగ్రెస్‌ను కాపాడుకుంటే మంచిది. అలాగే సచిన్ పైలట్ లాంటి యువనేతలను నమ్ముకుని పార్టీకి యువరక్తం ఎక్కించాలి. వృద్దనేతలను పక్కన పెట్టాలి. వారి ఆలోచనలు పనికరావని గుర్తించాలి. అప్పుడే కాంగ్రెస్ మళ్లీ ప్రజల ఆశిస్సులు పొందగలదు.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## రాజన్న పాలన పేరుతో ప్రజలకు పంగనామాలు



(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు, సెప్టెంబర్, 28 (సమ సమాజం): రాజన్న పాలన తెస్తానని రాజన్న మాటకి సీఎం జగన్ పంగ నామాలు పెట్టారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ దుయ్యబట్టారు. నగరంలోని రైతు సదస్సు కార్యక్రమంలో సంచలన.. ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతు మోటర్లకు మీటర్లు బిగిస్తే బిగించేవాడి చేతులు నరకుతామన్నారు. తెలంగాణలో రైతు వ్యవసాయ మోటార్లకి మీటర్లు బిగిస్తే పగలగొడతామని ముఖ్యమంత్రి కేసీఆర్ అంటున్నారని, 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న సీఎం జగన్ ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. 175 స్థానాలకు 175 స్థానాలు గెలుస్తానంటున్న జగన్మోహన్ రెడ్డి... నిజాం నవాబు వచ్చినట్టు మంది మార్బలంతో సామాన్య ప్రజానికాన్ని ఇంటి నుంచి బయటకు రాకుండా భయభ్రాంతులకు గురిచేసి తిరుపతికి వస్తారా? అంటూ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దళితబంధు స్ఫూర్తితో త్వరలో గిరిజన బంధు

(మొదటి పేజీ తరువాయి) దళితబంధు లబ్దిదారుని ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లాలో 563 మందికి దళిత బంధు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన దళితులందరికీ దళితబంధు వచ్చేలా కృషి చేస్తామని కవిత హామీ ఇచ్చారు. ఎలాంటి నిబంధనలు పెట్టకుండా దళితబంధు ద్వారా 10 లక్షల రూపాయలను లబ్దిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదగాలనేదే కేసీఆర్ లక్ష్యమన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇకపోతే సింగరేణి ఉద్యోగులకు సీఎం కేసీఆర్ దసరా కానుక ప్రకటించిన నేపథ్యంలో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల తరపున సీఎం కేసీఆర్‌కు కవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా, అత్యంత ఎక్కువ మొత్తంలో దసరా బోనస్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్రం, ఈ ఏడాది అర్హులైన సింగరేణి కార్మికులకు రూ. 368 కోట్లు అందించడం గొప్ప విషయమన్నారు. కార్మికుల శ్రమ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి సంస్థ మరింత ముందుకు సాగుతూ, దేశానికి



వెలుగులు పంచాలని ఆకాంక్షిస్తు న్నానని కవిత పేర్కొన్నారు. దసరా పండుగ లోపు ఈ వాటాను ఉద్యోగులకు చెల్లించాలని సీఎం ఆదేశించారు.

## టూరిజం అవార్డుల్లో తెలుగు రాష్ట్రాలు సత్తా

(మొదటి పేజీ తరువాయి) విభాగాల్లో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటింది. ఢిల్లీ వేదికగా జరిగిన జాతీయ టూరిజం అవార్డుల ప్రదానోత్సవంలో తెలుగు రాష్ట్రాలు మంగళవారం నాడు ఈ పురస్కారాలను అందుకున్నాయి. ఇప్పుడు ఇలా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు అవార్డుల పంట పండటం హర్షం వ్యక్తం అవుతోంది. ఇలా అరుదైన అవార్డులు దక్కించుకోవడం గర్వంగా ఉందని ఇరు రాష్ట్రాలప్రభుత్వాలు పేర్కొంటున్నాయి. ఇలా అవార్డులు రావడం మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపాయి. రాష్ట్రాల్లో పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు పేర్కొంటున్నాయి. దేశంలో తెలుగు రాష్ట్రాలకు అవార్డులు దక్కడం చాలా సంతోషమని చెబుతున్నాయి. ఇలాంటి అవార్డులు దక్కించుకునేందుకు మున్ముందు మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉంటే, పర్యాటకరంగం అభివృద్ధి కోసం విజిట్ ఆంధ్రప్రదేశ్ పేరుతో క్యాంపెయిన్ ప్రారంభించింది ఏపీ టూరిజం. అయితే జియో పోర్టల్ ఆధారంగా రూపొందించిన వెబ్‌పోర్టల్‌ను క్యాంప్ ఆఫీస్‌లో సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. అనంతరం, వైవిధ్య ఉత్సవాల బ్రోచర్లను ఆవిష్కరించారు. అలాగే వచ్చే ఏడాదిని విజిట్ ఆంధ్రప్రదేశ్-2023గా ప్రకటించారు. ఏపీలో పర్యాటక ప్రదేశాలను సులువుగా గుర్తించేలా జీఐఎస్ వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. టూరిజం, ట్రావెల్, హాస్పిటాలిటీ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చాలని టూరిజంశాఖ ఉన్నతాధి కారులకు సీఎం జగన్ సూచించారు. ఉత్తమ పర్యాటక రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో నిలువడం హర్షం వ్యక్తం అవుతోంది. ఇందులో బెస్ట్ టూరిజం ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్‌గా సికింద్రాబాద్ ఉండగా, విదేశీ భాషలో ఏపీ కాఫీ టేబుల్ బుక్‌కు అవార్డు దక్కినందుకు ఆ రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక విజయవాడ ది గేట్ వే హోటల్‌కు బెస్ట్ ఫైవ్ స్టార్ హోటల్‌గా అవార్డు లభించింది. బెస్ట్ టూరిజం గోల్ఫ్ కోర్సుగా హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌కు అవార్డు దక్కింది. ఇక అపోలో హెల్త్ సిటీకి బెస్ట్ మెడికల్ టూరిజం ఫెసిలిటీ అవార్డు, సమగ్ర టూరిజం అభివృద్ధిలో తెలంగాణకు మూడో బహుమతి లభించడం విశేషం.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి) నిర్ణయించింది. ఈ మేరకు కేబినేట్ వివరాలను మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో డీఏ పెంపునకు ఆమోదం లభించింది. తాజా పెంపుతో ఉద్యోగుల డీఏ మొత్తం 38 శాతానికి చేరనుంది. ఈ నిర్ణయంతో సుమారు 50 లక్షల మంది ఉద్యోగులు, 62 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది.ఏడో వేతన సంఘం సిఫార్సుల మేరకు ఈ ఏడాది మార్చిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు శాతం మేర మోదీ ప్రభుత్వం డీఏ పెంచింది. దీంతో మూల వేతనంలో డీఏ 34 శాతానికి చేరింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే కరవు భత్యం (డీఏ)ను నాలుగు శాతం మేర పెంచుతూ మోదీ సర్కార్? నిర్ణయం తీసుకుంది. తాజా పెంపుతో ఉద్యోగుల డీఏ మొత్తం 38 శాతానికి చేరనుంది. ఈ నిర్ణయంతో సుమారు 50 లక్షల మంది ఉద్యోగులు, 62 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది.తాజా పెంపు నిర్ణయంతో అది 38 శాతానికి పెరిగింది. కేంద్ర ప్రభుత్వం డీఏ పెంచిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేర డీఏ పెంచే అవకాశం ఉంది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. మోదీ ప్రభుత్వం డీఏను నాలుగు శాతం పెంచడంతో ప్రతి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి జీతం 34 శాతం నుంచి 38 శాతానికి పెంచినట్లుగా సమాచారం. ఈ పెంపు జూలై నుంచి డిసెంబర్ 2022 వరకు చెల్లుబాటు అవుతుంది. ప్రస్తుత డియర్‌నెస్ అలవెన్స్ 34 శాతం కాగా, ఇప్పుడు 4 శాతం నుంచి 38 శాతానికి పెంచారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రస్తుతం ఉన్న 50 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, 62 లక్షల మంది పెన్షనర్లకు నేరుగా లబ్ది చేకూరనుంది. ఈ పెంపు 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఆమోదించబడిన ఫార్ములాపై ఆధారపడి ఉంటుంది.1 జూలై 2022 నుండి ఆం పెంపు వర్తిస్తుంది. ప్రభుత్వం పెంచిన ఆం 2022 జూలై 1 నుంచి వర్తిస్తుంది. అంతకుముందు మార్చి 2022లో జనవరి నుంచి ఆం పెంచాలని ప్రభుత్వం ప్రకటించింది. అప్పట్లో కేంద్ర ఉద్యోగుల డీఏను 31 శాతం నుంచి 34 శాతానికి పెంచారు. ఇప్పుడు అది 38 శాతానికి పెరిగింది. దీని ప్రకారం ఉద్యోగులకు సెప్టెంబర్ నెల జీతంలో రెండు నెలల డీఏ బకాయిలు అందుతాయి. దీనితో పాటు, సెప్టెంబర్ 28న డీఏ పెంపును క్లెయిమ్ చేసుకోవచ్చు

## ప్రశాంతంగా పండుగలను జరుపుకోవాలి

అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. పండుగలను ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకోవాలన్నారు. ఇందులో భాగంగా పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గణెలిష్ ఉత్సవాలకు ప్రశాంతంగా జరిగినట్లే ప్రస్తుత పండుగలకూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ గా జరుపుకోవాలన్నారు. ప్రజలందరూ ఆయా పండుగలను ఎలాంటి అపశృతి లేకుండా, ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. దసరా పండుగకు ఊరికి వెళ్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పండుగ సెలవులతో చాలా మంది ప్రయాణాలు చేస్తారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారన్నారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని సీపీ చెప్పారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే పలు సూచనలు చేశామన్నారు. సరిహద్దు పోలీస్ స్టేషన్ల సిబ్బంది సరిహద్దు పోలీస్ కమిషనరేట్ సిబ్బంది తో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో అక్టోబర్ 1వ తేదీన జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో పోలీస్ కుటుంబ సభ్యులు, మహిళా సిబ్బంది అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలన్నారు. సైబరాబాద్ పరిధిలో మొత్తం 700 దేవి ప్రతిమలు ప్రతిష్టించారన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయం తో పని చేయాలన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. నిమజ్జనాలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలన్నారు. నిమజ్జనానికి సంబంధించి ట్రాఫిక్ పరంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఐడిఎల్ ట్యాంక్ వద్దకు నిమజ్జనం కోసం ఎక్కువగా విగ్రహాలు వస్తున్నందున కు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా దృష్టి సారించా మన్నారు. నిమజ్జనం సమయంలో మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. జలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీ ల పై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. సైబరాబాద్ పోలీసులు బాగా పని చేస్తున్నారన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కు మొత్తం 21 ఫంక్షన్ వర్టికల్స్లో ప్రతీ నెల 14 వర్టికల్స్ లో ముందు వరసలో నిలుస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండన్నారు. సెలవులలో బయటకు వెలుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళము అమర్చుకోవడం మంచిది. తాళము వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే మీ దగ్గరలోని స్థానిక పోలీసు స్టేషన్ లో సమాచారము ఇవ్వండి. మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 100 కు ఫోన్ చేయండి.మీ వాహనాలను మీ ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకొండి. మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి. మీకు వీలైతే చక్రాలకు చైన్స్ తో కూడా లాక్ వేయడం మంచిది. నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలి.మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించకుండా కర్టెన్స్ తో కవర్ చేయడం మంచిది.- బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి లోపల , బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిది. బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు.. గుడికి వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడమ మంచిది కాదన్నారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఉప ఎన్నిక వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారా..!



(మొదటి పేజీ తరువాయి) మాత్రమే ప్రజలు, వారి సమస్యలు గుర్తుకొస్తాయని ఆయన ధ్వజమెత్తారు. ఎంత డబ్బు పంచి.. ఎన్ని ఎత్తుగడలు వేసినా మునుగోడు ప్రజలు భాజపానే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలు, వారి సమస్యలు గుర్తుకొస్తాయని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మండిపడ్డారు. మిగతా సమయంలో ఫామ్‌హౌజ్, ప్రగతిభవన్ నుంచి బయటకు రాలేదని ఆయన ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని పద్మనగర్ కాలనిలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.హుజూరాబాద్ ఉపఎన్నిక సమయంలో అక్కడ ఏవిధంగా అయితే దళితులందరికీ దళితబంధు ఇచ్చారో.. అలాగే మునుగోడు నియోజకవర్గంలో ఉపఎన్నిక ముందే దళితులకీ దళిత బంధు, గిరిజనులందరికీ గిరిజన బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎక్కడ ఎన్నికలు రాగానే అక్కడ ముందస్తుగా పోలీసులు, ఇంటెలిజెన్స్, పార్టీ నాయకులను దింపుతారని కేసీఆర్‌పై ఈటల మండిపడ్డారు. నాయకులతో దావత్‌లు పెట్టించి కార్యకర్తలను మభ్యపెడతారని ఆయన ఆరోపించారు. 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎంత డబ్బు పంచి.. ఎన్నిఎత్తుగడలు వేసిన మునుగుడులో ప్రజలు భాజపానే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అయోధ్యలో లాతా మంగేష్కర్ కూడలి

(మొదటి పేజీ తరువాయి) కూడలిలో 14 టన్నుల బరువు, 40 అడుగుల పొడవు, 12 మీటర్ల ఎత్తున్న వీణను ఏర్పాటు చేశారు. దేశంలోనే ఇంతటి భారీ సంగీత వాయిద్యాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శి సత్యేంద్ర సింగ్ తెలిపారు. లతా మంగేష్కర్ దేశం గర్వించదగ్గ గాయకురాలని, ఆమె స్మారకార్థంగా చౌక్ ను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

## మంత్రి ఇంద్రకరణ్ దిష్టిబొమ్మ దగ్ధం

(మొదటి పేజీ తరువాయి) మంత్రి ప్రశ్నించారు. దీంతో ఇంద్రకరణ్ రెడ్డి వ్యాఖ్యలపై జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలు నిరసనలు తెలుపుతున్నారు. ఇవాళ నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రికి వ్యతిరేకంగా నల్ల జెండాలతో ఆందోళన చేశారు. ఈ క్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి పీఎస్ కు తరలించారు.

## టాలీవుడ్‌లో మరో విషాదం



(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం): టాలీవుడ్‌లో మరో విషాదం చోటు చేసుకుంది. సూపర్ స్టార్ మహేష్‌బాబుకు మాతృవియోగం కలిగింది. సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ సతీమణి శ్రీమతి ఇందిరా దేవి బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇందిరా దేవి నివాసంలోనే తుది శ్వాస విడిచారు. కృష్ణా ఇందిరాదేవికి ఐదుగురు సంతానం. రమేష్‌బాబు, మహేష్ బాబు, పద్మావతి, మంజుల, ప్రియదర్శిని. ఇందిరాదేవి మృతితో ఘటమనేని కుటుంబంతో పాటు..టాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రిన్స్ మహేష్ బాబు..ఇందిరాదేవి బర్త్ డే రోజున, మదర్స్ డే రోజున, విమెన్స్ డే రోజున ప్రత్యేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తనకు తల్లి పట్ల ఉన్న మమకారాన్ని అభిమానులతో పంచుకునేవారు. ఇటీవల కాలంలోనే...విజయ నిర్మల, రమేష్ బాబు మృతితో దిగాలు చెందుతున్న ఘట్టమనేని ఫ్యామిలీలో.. ఇప్పుడు ఇందిరాదేవి మరణం మరింత బాధాకరమైన విషయం. ఇందిరాదేవి భౌతికకాయానికి మంత్రి కేటీఆర్ నివాళు లర్పించారు. హీరో మహేశ్ బాబు, సూపర్ స్టార్ కృష్ణను ఓదార్చారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందిరాదేవి మృతిపట్ల సంతాపం తెలిపారు. మహేశ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. కృష్ణ సతీమణి, మహేష్ బాబు తల్లి ఇందిరా దేవి మరణ వార్తతో టాలీవుడ్ ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇందిరాదేవి నేటి తెల్లవారుజామున తుదిశ్వస విడిచారు.

## హైకోర్టులో తెలంగాణకు ఊరట

(మొదటి పేజీ తరువాయి) చెల్లింపుపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ఏపీకి రూ.6,995 కోట్ల ట్రాన్స్‌కో బకాయిలు చెల్లించాలంటూ గతంలో కేంద్రం తెలంగాణకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై కేసీఆర్ సర్కారు హైకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వ తరపున అడిషనల్ ఏజీ రాంచందర్ రావు వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం ఏపీకి బకాయిపడ్డ ట్రాన్స్ కో బిల్లుల చెల్లింపుపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ ఉండటంతో విభజన చట్టంలో 57 శాతం కరెంట్ తెలంగాణకు, ఏపీకి 43 శాతం కేటాయించారు. అయితే అదనంగా ఇస్తున్న కరెంట్‌కు తెలంగాణ డబ్బులు చెల్లించాలని చెప్పారు. మూడున్నరేళ్ల పాటు కరెంట్ తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. కృష్ణపట్నం థర్మల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి మరో రూ.1,614 కోట్లు రావాల్సి ఉంది. ఇవన్నీ కలిపితే.. ఏపీకి ఇవ్వాల్సిన మొత్తాన్ని తీసేస్తే రూ.12 వేల 490 కోట్ల కన్నా ఎక్కువ మొత్తాన్ని ఏపీ ప్రభుత్వమే బాకీ ఉందని తెలంగాణ సర్కారు చెబుతోంది.

## రాహుల్ యాత్ర..విపక్షాల జోడో యాత్ర కావాలి

(మొదటి పేజీ తరువాయి) మాత్రమే సాధ్యమవుతుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ కొంత దూకుడు ప్రదర్శించాలి. మోడీ ఎత్తుల ను చిత్తు చేస్తూ ప్రజలకు చేరువ కావాలి. అనేక విషయాల్లో మోడీ తీరును ఎండగడుతూనే ప్రజలకు విశ్వాసం కలిగించే ప్రకటనలు చేయాలి. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర..విపక్షాల ఐక్యతను కూడా జోడించే యాత్రగా రూపుదిద్దాలి. కాంగ్రెస్ లేకుండా ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పాటు చేయలేమని గతవారం బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఈ వ్యాఖ్యలో వాస్తవం ఉంది. ఎందుకంటే దేశంలో నేటికీ అంతోఇంతో ఓటుబ్యాంక్ ఉన్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే. అందుకే వరుసగా కాంగ్రెస్ సారథ్యంలో యూపీఏ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆ రెండుసార్లూ 320 మందికి పైగా లోక్‌సభ సభ్యుల మద్దతుతో యూపీఏ ప్రభుత్వాలు నడిచాయి. బిఎస్‌పి, ఎస్‌పి, ఆర్‌జెడి, జనతాదళ్(ఎస్), కేరళ కాంగ్రెస్, ఇతర చిన్నా చితక పార్టీలతో పాటు వామపక్షాలు ఆ పదేళ్లూ కాంగ్రెస్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కార్‌కు అండగా నిలిచాయి. నిజానికి 2014 తర్వాత కూడా బిజెపి, కాంగ్రెసేతర పార్టీల బలం ఏ మాత్రం తగ్గలేదు. తగ్గిందల్లా కాంగ్రెస్ బలం మాత్రమే. ఈ క్రమంలో కోల్పోయిన సీట్లను తిరిగి దక్కించుకునే ప్రయత్నాలు చేయాలి. మోడీ ప్రలజకు ఎలా భారంగా మారారో తెలియచేయాలి.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



(మొదటి పేజీ తరువాయి) పెరగలేదు కాబట్టి సంతోషించ దగిన విషయం. బుధవారం నాటికి భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ. 49,530 కాగా, 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.45,373గా ఉంది. దేశీయంగా కిలో వెండి రూ. 900 మేర తగ్గి.. రూ.55,400 లుగా కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో భారతదేశంలోని వివిధ మెట్రో నగరాల్లో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి.

# టీఆర్ఎస్ ఎంపీబీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

### ఎన్నికల అఫిడవిట్‌పై విచారణకు అనుమతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):**టీఆర్ఎస్ ఎంపీబీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. బీబీ పాటిల్ ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై పునఃపరిశీలన జరపాలని తెలంగాణ హైకోర్టుకు సుప్రీం సూచించింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం పొందుపరిచారని తెలంగాణ హైకోర్టులో ప్రత్యర్థి మదన్‌మోహన్‌రెడ్డి సవాల్ చేశారు. కాగా... మదన్‌మోహన్ పిటిషన్‌ను హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తోసిపుచ్చారు. దీంతో హైకోర్టు ఉత్తర్వులను మదన్‌మోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ క్రమంలో సింగిల్ జడ్జి తీర్పుపై పునఃపరిశీలన చేయాలంటూ ఉన్నతన్యాయస్థానం సూచనలు చేసింది. అక్టోబర్ 10న హైకోర్టుకు హాజరుకావాలని తీర్పులో పేర్కొంది. ఈ కేసులో అన్ని అంశాలు ఓపెన్‌గానే ఉంటాయని తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# కౌన్సిలర్లు అక్రమాలకు పాల్పడితే పిడి యాక్ట్

### పోలీసులకు సూచించిన మంత్రి మల్లారెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** కౌన్సిలర్లు అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి మల్లారెడ్డి హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ 3వ వార్డులో పర్యటించారు. లంచం ఇవ్వనందుకు కౌన్సిలర్ భర్త ప్రభాకర్ రెడ్డి అధికారులతో కూల్చివేయించిన ఇళ్లను పరిశీలించారు. అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని మంత్రి మల్లారెడ్డి పోలీసులను ఆదేశించారు. మరోవైపు అప్పుచేసి ఇల్లు కట్టుకుంటుంటే కౌన్సిలర్ భర్త ప్రభాకర్ రెడ్డి 3లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని అడిగారని బాధితుడు రాంనాథ్ తెలిపాడు. పైసలు ఇచ్చే పరిస్థితి లేదని బతిమిలాడినా ప్రభాకర్ రెడ్డి వినిపించుకోలేదన్నారు. అందుకే పోలీసులకు ఫిర్యాదు చేశానని, మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లానని రాంనాథ్ చెప్పాడు. ఇదిలావుంటే రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. బుధవారం ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వ సభ్య సమావేశం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన నారాయణ గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతే రాజు అనే నినాదంతో సీఎం కేసీఆర్ రైతుకు సంబంధించి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సాగు నీటి కోసం మిషన్ కాకతీయ, సాగు పెట్టుబడి కోసం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరా, ధాన్యం కొనుగోలు, సబ్సిడీ పై విత్తనాల సరఫరా, పంట నష్టం రుణాలు వంటివి అమలు చేస్తూ రైతులను సీఎం ఎప్పటి కప్పుడు ఆదుకుంటున్నారని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని రైతు సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమచేస్తూ.. దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని మంత్రి మల్లారెడ్డి వివరించారు.కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎం.పావని, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, సంఘం వైస చైర్మన్ అనంత రెడ్డి, డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్రసీమలో తెలంగాణ కీర్తి చాటిన పైడి

### ఘనంగా నివాళి అర్పించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** చిత్రసీమలో తెలంగాణ కీర్తిని జాతీయస్థాయిలో చాటి చెప్పిన గొప్ప నటుడు పైడి జయరాజ్ అని సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పైడి జయరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో అగ్ర హీరోగా రాణిస్తూ దర్శకునిగా, నిర్మాతగా, బహుభాషా నటుడిగా గుర్తింపు పొంది ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న తొలి తరం తెలంగాణ ముద్దుబిడ్డ పైడి జైరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కవులను, కళాకారులను, సాహితి వేత్తలను, గుర్తించి వారిని గౌరవిస్తున్నారన్నారు. జయరాజ్ సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కళావేదిక రవీంద్రభారతిలో ఉన్న ప్రివ్యూ థియేటర్ కి 'పైడి జయరాజు ప్రివ్యూ థియేటర్' పేరు పెట్టుకొని గౌరవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, టీజీవో ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, టీజీవో కోశాధికారి పుల్లెంల రవీందర్ కుమార్ గౌడ్, భాగ్యనగర్ టీఎన్‌జీవో అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసుల్లో ఉన్న నేతలకు చెక్

### ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవాలి

### పిటిషన్‌పై కేంద్రానికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 28 (సమ సమాజం):** క్రిమినల్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలను ఎన్నికల్లో పోటీ చేయనీయరాదంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు పంపింది. దీనిపై స్పందించాలని ఎన్నికల సంఘాన్ని సైతం ఆదేశించింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను ఎన్నికల్లో పోటీ చేయనీయకుండా అడ్డుకోవాలంటూ దాఖలైన వ్యాజ్యాలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. కేంద్ర న్యాయ, హోంశాఖలకు నోటీసులు పంపింది.భాజపా నేత, న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. తీవ్రమైన క్రిమినల్ నేరాలు ఎదుర్కొంటున్న నేతలు పోటీలో పాల్గొనకుండా డిబార్ చేయాలని వ్యాజ్యంలో కోరారు. దీనిపై కేంద్రం, ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించాలని సుప్రీంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ రిషికేశ్ రాయ్?తో కూడిన బెంచ్ విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే నోటీసులు పంపింది.

# జాతీయ పార్టీపై కెసిఆర్ ముమ్మర కసరత్తు

(మొదటి పేజి తరువాయి)జరగనుందని సమాచారం. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల ఏకాభిప్రాయంతో కేసీఆర్ ప్రకటన చేయనున్నారని తెలుస్తోంది. త్వరలోనే భారీ బహిరంగ సభకు కేసీఆర్ ప్లాన్ చేయనున్నారు. ఈ బహిరంగ సభలోనే పార్టీ జెండా - ఎజెండాను కేసీఆర్ ప్రకటించనున్నారని సమాచారం. ఇక పార్టీకి సంబంధించిన జెండా రూపకల్పన విషయంలో కూడా ఒక క్లారిటీ వచ్చినట్టు తెలుస్తోంది. భారతదేశ చిత్ర పటంతో పాటు గులాబీ రంగు సైతం కేసీఆర్ జాతీయ పార్టీ జెండాలో మిళితమై ఉంటుందని తెలుస్తోంది. ఇక పార్టీ ఎజెండా విషయానికి వస్తే... రైతులు, దళితులు, యువతను టార్గెట్ చేయనున్నట్టు సమాచారం. ఇప్పటి వరకూ తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను హైలైట్ చేస్తూ కేసీఆర్ తమ జాతీయ పార్టీని ముందుకు తీసుకువెళ్లనున్నట్టు సమాచారం. ఇక పార్టీ పేరు.. 'భారత రాష్ట్ర సమితి' అని టాక్ నడుస్తోంది కానీ క్లారిటీగా ఇదే అన్న విషయం మాత్రం తెలియడం లేదు. మొత్తానికి దసరాతో సస్పెన్స్ వీడే అవకాశం ఉంది.

# ఊరూవాడా ఉత్సాహంగా బతుకమ్మ



### సెలబ్రిటీలు కూడా పాల్గొనడం విశేషం

**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా సాగుతున్నాయి. ఊరూవాడల్లో ఉయ్యాల పాటలు మారుమోగుతున్నాయి. ఊరూ వాడా రంగురంగుల పూలను ఒద్దికగా పేర్చి రాగ యుక్తమైన పాటలకు లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడిపాడుతున్నారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్నీ బతుకమ్మలతో మురిసిపోతున్నాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఆడిపాడుతున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో టిఆర్ఎస్ మహిళానేతలతో పాటు గవర్నర్ తమిళిసై, స్మితా సబర్వాల్, పివి సింధు,నటి తమన్నా తదితరులు కూడా పాల్గొనడం విశేషం.

# బతుకమ్మ వేడుకల్లో కవితకు చేదు అనుభవం




### కవిత గో బ్యాక్ అంటూ నినాదాలు

**రంగారెడ్డి, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చేదు అనుభవం ఎదురైంది. బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి ఆమె రంగారెడ్డి కోర్టుకు వెళ్లారు. అయితే కవితను పలువురు న్యాయవాదులు అడ్డుకున్నారు. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఎప్పుడూ తమ సమస్యలను పట్టించుకోలేదని.. ఇప్పుడెలా కోర్టు వద్దకు వస్తారని ఆమెను నిలదీశారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. న్యాయవాదులను అదుపు చేసేందుకు పోలీసులు యత్నించడంతో తోపులాట జరిగింది. పలువురు న్యాయవాదులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. కోర్టు ప్రాంగణంలో ఎలాంటి ఆందోళనలకు అనుమతులు లేవని.. ఎవరైనా అతిక్రమిస్తే అరెస్ట్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ అధ్యక్ష రేసులోకి మళ్లీ దిగ్విజయ్

### 30న నామినేషన్ వేస్తారని పార్టీలో ప్రచారం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల రేసులో పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ పేరు తెరపైకి వచ్చింది. బుధవారం రాత్రి ఢిల్లీ చేరుకోనున్న దిగ్విజయ్ సెప్టెంబర్ 30న తన నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాజస్థాన్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు నేపథ్యంలో అశోక్ గెహ్లాట్ అభ్యర్థిత్వంపై సందిగ్ధం నెలకొనగా తాజాగా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల రేసులో దిగ్విజయ్ సింగ్, కేసీ వేణుగోపాల్, మల్లికార్జున్ ఖర్గే పేర్లు ముందువరసలో నిలిచాయి. అక్టోబర్ 17న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా పోటీపడుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేయబోననే నిర్ణయానికి రాహుల్ గాంధీ కట్టుబడి ఉండటంతో ఎన్నిక అనివార్యం కానుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ పరాజయం అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ గాంధీ తప్పుకున్నారు. ఆపై తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియాగాంధీ మరోసారి పార్టీ పగ్గాలు చేపట్టారు. జీ-23గా పేరొందిన అసంతృప్త నేతల నుంచి విమర్శలు రావడంతో 2020 ఆగస్టులో పార్టీ చీఫ్‌గా వైదొలగేందుకు సోనియా సిద్ధమవగా ఆ పదవిలో కొనసాగాలని సీడబ్ల్యూసీ ఆమెకు విజ్ఞప్తి చేసింది.

# మునుగోడు ప్రజలు తలదించుకునేలా నేను చేయలే : రాజగోపాల్‌రెడ్డి



(మొదటి పేజి తరువాయి) చండూర్ మున్సిపల్ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఏదో ఒక బలమైన కారణం లేకపోతే తాను రాజీనామా చేసి మళ్ళీ ఎందుకు పోటీ చేస్తానంటూ అన్నారు. 60 ఏండ్ల పోరాటం, ఎంతో మంది ఆత్మబలిదానం వల్ల రాష్ట్రం ఏర్పడ్డదన్న ఆయన... తనకు అభివృద్ధి చేయాలన్న తపన ఉందని చెప్పారు. ప్రజాప్రతినిధిగా అయితే ఏం చేయలేక పోయినా సొంత డబ్బులతో సహాయం చేశానని చెప్పారు. అధికార పార్టీ కాంగ్రెస్‌కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంతో రాష్ట్రంలో ప్రతిపక్షం అన్నదే లేకుండా పోయిందని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. అవసరంలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు అప్పులు తెచ్చి మరీ ఎంతో మందికి సహాయం చేశానన్నారు. కానీ తాను డబ్బులు ఇచ్చి ఎక్కడా పేరు రాసుకోలేదని చెప్పారు. ఎవరు ఎన్ని అపనిందలు వేసినా.. ఎన్ని అబాంధాలు వేసినా భరిస్తానని అన్నారు. తాను అమ్ముడు పోయానని అసత్య ప్రచారం చేస్తున్నారు... కానీ తాను ఎప్పుడూ మునుగోడు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని చేయనని రాజగోపాల్ స్పష్టం చేశారు. తనన కొనే శక్తి ఈ ప్రపంచంలో పుట్టలేదని, పుట్టబోదని నొక్కి చెప్పారు. ఈ ఎన్నిక తెలంగాణ ఆత్మ గౌరవం కోసం వచ్చిందన్న రాజగోపాల్ రెడ్డి... ఎన్నికల్లో నిలబడేది, గెలిచేది మునుగోడు నియోజకవర్గ ప్రజలేనన్నారు. 2014 కంటే ముందు కేసీఆర్ ఆస్తి ఎంత... జగదీశ్వర్ రెడ్డి ఆస్తి ఎంత... అని ప్రశ్నించారు. అప్పుడు తన ఆస్తి ఎంత... ఇప్పుడెంత.. అన్న ఆయన... తాను తన ఆస్తులు అమ్ముకొని తింటూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని స్పష్టం చేశారు. పేదవాడు ఆసుపత్రికి పోదామంటే పోలేని పరిస్థితిలో ఆసుపత్రులు ఉన్నాయని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు.

# మాజీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావుకు ఊరట


(మొదటి పేజి తరువాయి) తెలిసిందే. గతంలో రెండుసార్లు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం నిరాకరించింది. తాజాగా రూ. లక్ష పూచికత్తుతో పాటు, పలు షరతులు విధిస్తూ ధర్మాసనం బెయిల్ ఇచ్చింది. రెండు నెలల పాటు ప్రతీరోజు ఉదయం 10 గంటలకు విచారణ అధికారి ముందు హాజరుకావాలని నాగేశ్వరరావుకు హైకోర్టు షరతు విధించింది. కాగా... తన భర్తపై దాడి చేయడంతో పాటు తనను కిడ్నాప్ చేసి అత్యాచారం చేశారంటూ నాగేశ్వరరావుపై ఓ మహిళ ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు నాగేశ్వరరావును అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై స్పందించిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. అత్యాచారం, ఆయుధ చట్టం కింద నాగేశ్వర్‌రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇలా కిడ్నాప్, అత్యాచారం కేసులో జైలుకు వెళ్లిన మాజీ సీఐ నాగేశ్వరరావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 2018లో నమోదైన ఓ కేసులో వనస్థలిపురం హస్తినాపురానికి చెందిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పట్లో ఆ కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉన్న నాగేశ్వరరావు.. నిందితుడికి బెయిల్ వచ్చాక తన పొలంలో పనికి పెట్టుకున్నాడు. అతను, తన భార్యతో కలిసి నాగేశ్వర్‌రావుకి చెందిన పొలంలో పనులు చేస్తుండేవారు. ఈ క్రమంలో నిందితుడు ఇంట్లో లేని సమయం చూసి..అతడి భార్యపై నాగేశ్వర్‌రావు అత్యాచారానికి పాల్పడ్డాడు. జులై 6వ తేదీన బాధితురాలికి నాగేశ్వర రావు వాట్సాప్ కాల్ చేసి.. తన లైంగిక కోర్కెలు తీర్చాలని బెదిరించాడు. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో నేరుగా హస్తినాపురంలోని ఆమె ఇంటికి వెళ్లాడు. ఆమెపై దాడి చేసి.. అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సమయంలో ఇంటికి వచ్చిన భర్త.. భార్య ఏడుపులు విని డోర్స్ పగులగొట్టి ఇంట్లోకి వచ్చి నాగేశ్వర్‌రావుపై కర్రతో దాడి చేశాడు. దాంతో సీఐ రివాల్వర్ ను బయటకు తీసి..చెప్పినట్లు వినకుంటే బ్రోతల్ కేసు పెడతానని దంపతులిద్దరిని బెదిరించి ఓ వెహికిల్‌లో ఎక్కించి.. వనస్థలిపురం నుంచి ఇబ్రహింపట్నానికి బయలుదేరాడు. కారు వెనుక సీట్లో బాధితురాలు కూర్చోగా..ఆమె ముందు సీట్లో నాగేశ్వర్‌రావు కూర్చున్నాడు. బాధితురాలి భర్తను డ్రైవ్ చేయాలని గన్‌పెట్టాడు. మార్గ మధ్యలో ఇబ్రహింపట్నం సమీపంలోని చెరువు బ్రిడ్జి వద్ద కారు ప్రమాదానికి గురైంది. దాంతో భార్యాభర్తలు అక్కడి నుంచి తప్పించుకుని వనస్థలిపురం వచ్చారు. నేరుగా వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో నాగేశ్వరరావును పోలీసులు జులై 10న అరెస్ట్ చేశారు.

# చేనేతరంగ అభివృద్ధికి బీజేపీ ఏం చేసింది?



### పద్దులు మావి..రద్దులు వారివి • కిషన్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, సెప్టెంబర్, 28 (సమ సమాజం):** చేనేతరంగ అభివృద్ధి కోసం బీజేపీ సర్కార్ ఏంచేసిందో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మంత్రి హరీశ్ రావు నిలదీశారు. చేనేతరంగం గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. కార్మికుల పొట్టకొట్టడం తప్ప చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలకు మాటలు ఎక్కువ, చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని టెస్కో కార్యాలయంలో తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సమక్షంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రద్దులు చేసిన ఘనత బీజేపీది.. పద్దులు ఇచ్చిన ఘనత టీఆర్ఎస్‌ది అని వ్యాఖ్యానించారు. చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా సహకారం అందిస్తున్నదని చెప్పారు. రూ.50 కోట్ల నిధులతో బతుకమ్మ చీరల కోసం చేనేత కార్మికులకు ఆర్డర్లిచ్చామన్నారు. మరమగ్గాల ఆధునీకరణ కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని వెల్లడించారు. రైతు బీమా తరహాలోనే నేతన్న బీమా తీసుకొచ్చామని, రూ.5 లక్షలు బీమా కల్పిస్తున్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్న నేత కార్మికులకు భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అంటే చేనేత కార్మికులకు రోల్ మోడల్ అని తెలిపారు. అప్పటి పాలకులు బాపూజీని అవమానించారని, తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సముచిత స్థానం కల్పించింద న్నారు. బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వస్తున్నదని వెల్లడించారు. వరంగల్‌లో మెగాటెక్స్‌టైల్ పార్కును 1250 ఎకరాల్లో ఏర్పాటు చేశామన్నారు. రెండు పెద్ద కంపెనీలు అక్కడ పనులు ప్రారంభించా యని తెలిపారు. మెగాటెక్స్‌టైల్ పార్కుకు నిధులు ఇవ్వాలంటే కేంద్ర స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీ రద్దులు తప్ప కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు. ఆల్ ఇండియా హ్యాండీ క్రాఫ్ట్ బోర్డు, పవర్ లూమ్ బోర్డులను 2014లో తీసుకొచ్చిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రద్దులు చేసిన ఘనత బీజేపీది.. పద్దులు ఇచ్చిన చరిత్ర టీఆర్ఎస్‌ది అని చెప్పారు. టీఆర్ఎస్ సర్కార్ పేదల ప్రభుత్వమని వెల్లడించారు. దేశంలో ఎన్ని కొత్త ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదన్నారు. దేశంలో బీమాకు మారుపేరు ఎల్ఐసీ అని.. దానిని ఎందుకు అమ్మాల్సి వచ్చిందో చెప్పాలన్నారు.






# పెళ్లి కలను నెరవేర్చుకోలేక పోయిన ఆశాపరేఖ్

## అదే అత్యుత్తమైన నిర్ణయంగా ప్రకటించిన పరేఖ్

నటి ఆశాపరేఖ్‌కు కాస్త అటు ఇటుగా ఆమెకు 81 ఏళ్లు ఉంటాయి. అప్పట్లో ఆమె అందరికీ కలలరాణి. దాదాసాహెబ్ అవార్డు ప్రకటనతో ఇప్పుడామె మరోమారు వార్తల్లోకి ఎక్కారు. ఆమె పెళ్లి చేసుకోక పోవడంతో తన కలను నిలబెట్టుకోలేక పోయారు. ఇప్పటికి ఆమెను చూసినోళ్లంతా అరవైకు కాస్త దగ్గర్లో ఉన్నట్లుగా భావిస్తారు. ఇంత పెద్ద వయసులో పెద్దరికం తీసుకొచ్చిన అందంతో మెరిసే ఆమెకు అంత వయసు ఉందన్న విషయం తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. 1960-70లలో ఆమె కాల్షీట్ల కోసం దర్శక నిర్మాతలు పడిన పాట్లు అన్నిఇన్నీ కావు. ఇక.. ఆమెను వెండితెర మీద చూసిన కోట్లాది మంది కుర్రకారుకు ఆమె ఒక ఆరాధ్య దేవత. ఆమె సినిమా ఒప్పుకున్న తర్వాతే హీరో ఎవరో డిసైడ్ అయ్యేది. ఆమె తమ సినిమాలో నటించటానికి ఒప్పుకుంటే.. సినిమా సూపర్ హిట్ అయినట్లేనని ఖాయంగా అనుకునేవారు.భారతీయ సినిమా బాక్సాఫీస్ కాసులు కురిపించే వరలక్ష్మిగా ఆమెకున్న పేరు ప్రఖ్యాతులు అన్ని ఇన్ని కావు. గుజరాత్ కు చెందిన ఆమెకు ఇప్పటికే బోలెడన్ని అవార్డులు.. పురస్కారాలు ఎప్పుడో పలుకరిం చాయి. తాజాగా ఆమెకు నటజీవితానికి.. సినిమాకు చేసిన సేవకు నిదర్శనంగా కేంద్రం తాజాగా ఆమెకు దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని ప్రకటించింది.1942 అక్టోబరు 2న జన్మించిన ఆశాపరేఖ్ తండ్రి గుజరాతీ జైన్ వ్యాపారీ కాగా.. ఆమె తల్లి సల్మా ముస్లిం. అయితే.. తర్వాతి రోజుల్లో ఆమె హిందువుగా మారారు. ఆశా తల్లికి తన కుమార్తెను చిన్నతనం నుంచి సినిమాల్లో నటించేలా చేయాలని.. ఆమె ఆ రంగంలో రాణించాలని కోరుకునేవారు. చిన్నతనంలోనే క్లాసికల్ డ్యాన్స్ ను నేర్పించారు. ప్రఖ్యాత నాట్య గురువు బన్సీలాల్ భారతీ వద్ద శిక్షణ ఇప్పించారు. పదహారేళ్ల ప్రాయంలో ఆమెను హీరోయిన్ గా పరిచయం చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలు ఫలించి.. ఆమెను ఒక సినిమాకు ఓకే చేసినప్పటికీ.. చివరి నిమిషంలో ఆమెను తొలగించారు దర్శకుడు విజయ్ భట్. ఆమె అందంగా లేదని.. నటి లక్షణాలు ఏమీ లేవన్న ఆయన రిజెక్టు చేసిన ఎనిమిది రోజులకు అప్పటి ప్రముఖ దర్శకుడు నాసిర్ హుస్సేన్ ఆమెనుకు 'దిల్ దేకే దేఖోతో" మూవీలో అప్పటి అగ్ర నటుడు షమ్మీ కపూర్ తో జత కట్టే ఛాన్సు ఇచ్చారు. ఆమె మొదటి సినిమానే పెద్ద హిట్. అలా మొదలైన ఆమె జర్నీ ఆగలేదు. ఎన్నోక్లాసిక్ చిత్రాలతో పాటు.. సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఆమె.. లవ్ ఇన్ టోక్యో లాంటి సినిమాల్లో ఆమె అందం.. అప్పటి కుర్రకారును నిద్ర లేకుండా చేసేది. అప్పట్లో ఆమె అగ్రహీరోలకు మించి రెమ్యునరేషన్ తీసుకునేవారు. హిందీతో పాటు.. గుజరాతీ.. పంజాబీ.. కన్నడ చిత్రాల్లో నటించారు. ఆమె చివరగా 'ఆంఖోం పర్' మూవీలో తళుక్కుమన్నారు. వయసు మీద పడిన తర్వాత తల్లి.. వదిన పాత్రలు వేసినా.. వాటిని కొనసాగించే ఇష్టం లేక 1999 నుంచి సినిమాలకు గుడ్ బై చెప్పేశారు. 47 ఏళ్ల కెరీర్ లో ఆమె 40 కు పైనే అవార్డుల్ని సొంతం చేసుకున్నారు. కోట్లాది మంది కుర్రాకారుకు ఆరాధ్య దేవతగా.. అందానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆమె..తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అవివాహితగానే ఉండిపోయారు. ఆమె నాటి అగ్ర దర్శకుడు.. తనకు తొలి సినిమాకు అవకాశం ఇచ్చిన నాసిర్ హుస్సేన్ తో ఆమె పీకల్లోతు ప్రేమలో మునిగారు. కానీ.. అప్పటికే ఆయనకు పెళ్లి కావటంతో ఆమె పెళ్లి ఆశ తీరలేదు. తర్వాతి కాలంలో అమెరికాకు చెందిన ఒక ప్రొఫెసర్ తో ఆమెకు పెళ్లి నిశ్చయమైంది. అయితే అప్పటికే అతను మరో అమ్మాయితో లివింగ్ రిలేషన్ లో ఉండటం.. పెళ్లి తర్వాత కూడా అది కొనసాగుతుందని చెప్పటంతో ఆమె నో చెప్పేశారు. పెళ్లి చేసుకోవాలని.. తనకంటూ పెద్ద కుటుంబం ఉండాలని.. చాలామంది పిల్లల్ని కనాలని కలలు కన్న ఆమె.. చివరకు అవివాహితగానే ఉండిపోయారు. పెళ్లి మీద ఎన్నో ఆశలు ఉన్న ఆమె.. చివరకు పెళ్లి చేసుకోకూడదన్న కఠిన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆమెను పెళ్లాడటానికి పెద్ద పెద్ద వ్యాపారవేత్తలు.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆసక్తి చూపినా.. ఆమె మాత్రం నో చెప్పేశారు. అయితే.. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తాను పెళ్లి చేసుకోకూడదన్న నిర్ణయం అత్యుత్తమమైనదని చెప్పటం గమనార్హం. ఎంతో మందికి తన అందంతో నిద్ర లేకుండా చేసి.. కలల రారాణిగా నిలిచిన ఆమె.. జీవితంలో మాత్రం ఒంటరిగా ఉండటం మాత్రం విచిత్రంగా చెప్పక తప్పదు.

# ఇందిరాదేవి మృతితో టాలీవుడ్ షాక్

## కృష్ణ,హహేశ్ బాబులకు సంతాపం తెలిపన నటులు

## చిరంజీవి, పవన్ కళ్యాణ్, బాలయ్యల దిగ్భ్రాంతి

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబుకి మాతృ వియోగం కలిగిన విషయం తెలిసిందే. సూపర్‌స్టార్ కృష్ణ భార్య ఇందిరాదేవి బుధవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు. ఆమెకి గత కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేకపోవడంతో చికిత్స తీసుకుంటూ ఈరోజు కన్నుమూశారు. ఇందిరాదేవి మృతితో ఘట్టమనేని కుటుంబంతో పాటు.. తెలుగు చిత్రపరిశ్రమలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో రమేశ్ బాబు మృతితో బాధలో ఉన్న ఈ కుటుంబం.. ఇందిరా మరణంతో మరింత కృంగిపోయింది. ఈతరుణంలో.. టాలీవుడ్ స్టార్స్ చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్‌తోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కృష్ణకి, మహేశ్ బాబుకి సానుభూతిని తెలియజేశారు. శ్రీమతి ఇందిరాదేవిగారు స్వర్గస్తులయ్యారు అనే వార్త ఎంతో కలచివేసింది. ఆ మాతృ దేవత ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటూ.. సూపర్ స్టార్ కృష్ణ గారికి, సోదరుడు మహేష్ బాబుకి, ఆయన కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని చిరంజీవి అన్నారు. ఘట్టమనేని కృష్ణ సతీమణి, ఘట్టమనేని మహేశ్ బాబు మాతృమూర్తి ఇందిరాదేవిగారి మరణం బాధాకరం. ఇందిరాదేవి లేకపోవడం కృష్ణగారి కుటుంబానికి తీరని లోటు. ఇందిరాదేవి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని నందమూరి బాలకృష్ణ తెలిపారు. ప్రముఖ నటులు కృష్ణగారి సతీమణి, శ్రీ మహేష్ బాబు గారి మాతృమూర్తి శ్రీమతి ఇందిరాదేవిగారు తుది శ్వాస విడిచారనే విషయం విచారం కలిగించింది. శ్రీమతి ఇందిరా దేవి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ బాధ నుంచి శ్రీ కృష్ణగారు, శ్రీ మహేష్ బాబుగారు త్వరగా కోలుకొనే, మనో ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిసున్నాను అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఇందిరమ్మ మరణ వార్త నన్ను దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది.



# విశాల్ ఇంటిపై దుండుగల దాడి


## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

తమిళంతోపాటు తెలుగులోనూ మంచి పాపులారిటీ ఉన్న కోలీవుడ్ నటుల్లో విశాల్ ఒకరు. వరుసగా యాక్షన్ మూవీస్‌తో తమిళ, తెలుగు ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా.. ఏ విషయం గురించైనా ఎలాంటి బెరుకు లేకుండా మాట్లాడుతుంటాడు. దీంతో తరచుగా ఇబ్బందుల్లో పడుతుంటాడు. తాజాగా విశాల్ ఇంటిపై గుర్తు తెలియని కొందరు దుండగులు రాళ్లతో దాడి చేశారు. దీంతో ఆయన ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం ఈ ఘటన తమిళనాడుసినీ, రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. విశాల్ గత కొంతకాలంలో చెన్నైలోని అన్నా నగర్‌లో తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలోని కొందరూ వ్యక్తులు ఎరుపు రంగు కారులో వచ్చి విశాల్ ఇంటిపై రాళ్ల దాడి చేశారు. దుండగులు దాడి చేస్తున్న సమయంలో విశాల్ ఇంట్లో లేడని తెలుస్తోంది. అయితే.. కారు విషయాన్ని సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న విశాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సినీ పరిశ్రమలో విశాల్ అంటే పడనివారే ఇలా చేశారా.. లేక ఇతర కారణాలు ఏమైన ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. తమిళ చిత్ర పరిశ్రమ నడిగర్ సంఘానికి విశాల్ ప్రస్తుతం జనరల్ సెక్రటరీగా ఉన్నాడు. అలాగే.. ఇటీవలే రాజకీయాల్లోకి రావాలని ప్లాన్ చేస్తున్నట్లు కూడా చెప్పుకొచ్చాడు. విశాల్ ఇంటిపై దాడి విషయం తెలిసిన ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఈ దాడికి పాల్పడిన త్వరగా పట్టుకుని.. శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో పోలీసులు ఈ కేసుని వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. విశాల్ ప్రస్తుతం ప్రస్తుతం 'లాఠీ', తుప్పరివాళన్ 2, మార్క్ ఆంటోని వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నాడు.




# 150 రోజుల్లో పొన్నియన్ సెల్వం షూటింగ్ పూర్తి

## జయం రవి వ్యాఖ్యలపై జక్కన్న ఆశ్చర్యం



మణిరత్నం దర్శకత్వంలో రూపొందిన పొన్నియన్ సెల్వన్ మరి కొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గత కొన్ని నెలలుగా ఈ సినిమా గురించిన చర్చ తారా స్థాయిలో జరుగుతోంది. మణిరత్నం కొన్ని పదుల సంవత్సరాలుగా ఈ సినిమాను తీయాలని కలలు కన్నాడు. ఎట్టకేలకు సినిమా కార్యరూపం దాల్చి విడుదలకు సిద్ధం అయ్యింది. ఈ సినిమా గురించి ఎన్నో విషయాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమా గురించిన ఒక విషయం తెలుసుకున్న సమయంలో రాజమౌళి ఆశ్చర్యపోయాడట. ఈ విషయాన్ని సినిమాలో ఒక హీరోగా నటించిన జయం రవి చెప్పుకొచ్చాడు. తాజాగా ఒక ప్రమోషనల్ ఈవెంట్ లో భాగంగా జయం రవి సినిమాకు సంబంధించిన విషయాలను చెప్పుకొచ్చాడు. ఆ సమయంలోనే జయం రవి మాట్లాడుతూ... పొన్నియన్ సెల్వన్ రెండు పార్ట్ ల షూటింగ్ ని కూడా కేవలం 150 రోజుల్లోనే పూర్తి చేశాం అంటూ రాజమౌళి గారికి తెలిసిన సమయంలో ఆశ్చర్యపోయారు. ఇంత భారీ సినిమాను అది కూడా రెండు పార్ట్ లను అంత తక్కువ రోజుల్లో ఎలా పూర్తి చేశారు అంటూ చాలా సమయం ఆశ్చర్యంగా మణిరత్నం గారిని రాజమౌళి గారు అడిగి తెలుసుకున్నారు అంటూ జయం రవి చెప్పుకొచ్చాడు. తమిళ మీడియా ఆకాశమే హద్దు అన్నట్లుగా అంచనాలు పెంచుతూ మాట్లాడుతున్న ఈ సినిమాలో విక్రమ్.. ఐశ్వర్యరాయ్.. త్రిష.. కార్తి.. ప్రకాష్ రాజ్.. జయం రవి ఇంకా ఎంతో మంది ప్రముఖ నటీ నటులు నటించారు. ఇది తమిళంలోనే అతి పెద్ద మల్టీ స్టారర్ మూవీగా ప్రచారం జరుగుతోంది. వెయ్యి కోట్ల వసూళ్ల లక్ష్యంగా ఈనెల 30వ తేదీనన రాబోతున్న ఈ సినిమా ఎంత వరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అనేది చూడాలి.




# మరింత పక్కాగా పుష్ప-2

## కథాకథనంలో మరింత పట్టుకోసం ప్లానింగ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్' చిత్రం.. పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా నార్త్ సర్క్యూట్స్ లో వంద కోట్లకు పైగా వసూళ్ళు రాబట్టి సంచలన సృష్టించింది. దీంతో ఇప్పుడు 'పుష్ప 2' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పుష్ప 1' ఊహించిన దానికంటే పెద్ద విజయం సాధించడంతో.. ఇప్పుడు రెండో భాగం 'పుష్ప: ది రూల్' విషయంలో దర్శకుడు సుకుమార్ అండ్ టీమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోందని తెలుస్తోంది. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా.. ఫస్ట్ పార్ట్ కు మించి ఉండేలా భారీ హంగులతో సినిమా తీయడానికి ప్లాన్ చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ప్రారంభంలో స్టార్ట్ చేస్తామని చెప్పినటప్పటికీ.. హడావుడిగా సెట్స్ మీదకు వెళ్లకుండా.. ప్రీ ప్రొడక్షన్ కోసం ఎక్కువ సమయం తీసుకున్నారు. బన్నీ సైతం 'పుష్ప 2' సినిమా కోసం ఎక్కువ టైం కేటాయించడానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సుక్కూ ముందుగా అనుకున్న కథలో మార్పులు చేసారని.. ఫైల్ వెర్షన్ కూడా రెడీ అయినట్లు వినికిడి. శేషాచలం అడవుల్లో కూలీగా జీవితాన్ని ప్రారంభించిన పుష్పరాజ్.. ఎర్ర చందనం స్మగ్లింగ్ సిండికేట్ ను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడనేది 'పుష్ప: ది రైజ్' లో చూపించారు. 'పుష్ప: ది రూల్' లో అతను చీకటి సామ్రాజ్యాన్ని ఎలా రూల్ చేయబోతున్నాడు? శత్రువులను ఏవిధంగా ఎదుర్కోబోతున్నాడు? అనేది చూపించే అవకాశం ఉంది. 'పుష్ప 1' షూటింగ్ ఎక్కువ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో చేశారు. కానీ ఈసారి పుష్పరాజ్ మారేడుమిల్లి నుంచి విదేశాలకు వెళ్తాడని.. కొన్ని కీలకమైన ఎపిసోడ్స్ ను విదేశీ అడవుల్లోనే షూట్ చేస్తారని తెలుస్తోంది. అడవులను వెతికే పని మీదే దర్శకుడు సుకుమార్ ఇటీవల ఫారిన్ కు వెళ్లారని టాక్. ఇకపోతే 'పుష్ప 2' తారాగణంపైనా సోషల్ మీడియాలో అనేక పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అల్లు అర్జున్ కి జోడీగా నటించిన రష్మిక మందన్నా రెండో భాగంలోనూ హీరోయిన్ గా కొనసాగనుంది. అలానే ఫహాద్ ఫాజిల్ - జగదీష్ - సునీల్ - అనసూయ - రావు రమేష్ - అజయ్ పాత్రలు కూడా ఉంటాయి. అయితే ఇప్పుడు సెకండ్ పార్ట్ లో కొత్తగా ప్రముఖ నటీనటులు భాగం అవుతున్నారని అంటున్నారు. ఇందులో సాయి పల్లవి - విజయ్ సేతుపతి - ప్రియమణి వంటి పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే సుకుమార్ ఈసారి 'పుష్ప' కు సంబంధించిన ఎలాంటి వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారట.ఇప్పటికే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించబడిన 'పుష్ప 2' చిత్రాన్ని.. అక్టోబర్ నెలలోనే సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ మళ్లీ పుష్పరాజ్ గా మేకోవర్ అయ్యాడు. త్వరలోనే షూటింగ్ అప్డేట్ ను వెల్లడించనున్నారు.ఇక ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది చివర్లో లేదా ఆపై వచ్చే 2024 సంక్రాంతికి విడుదల చేసే అవకాశం ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బ్జడెట్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in